# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం


పంచాంగం - 20 సెప్టెంబర్ 2025 - శనివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:08
సూర్యాస్తమయం - సా. 6:10
తిథి - చతుర్దశి రా. 12:19ం వరకు
తరువాత అమావాస్య
సంస్కృత వారం - స్థిర వాసరః
నక్షత్రం - మఖ ఉ. 8:02 వరకు
తరువాత పూర్వ ఫల్గుని(పుబ్బ)
యోగం - సాధ్య రా. 8:01 వరకు
కరణం - విష్టి ఉ. 11:56 వరకు, విష్టి ఉ. 11:56 వరకు
వర్జ్యం - సా. 4:34 నుండి సా. 6:16 వరకు
దుర్ముహూర్తం - ఉ. 7:44 నుండి ఉ. 8:32 వరకు
రాహుకాలం - ఉ. 9:08 నుండి ఉ. 10:39 వరకు
యమగండం - మ. 1:39 నుండి మ. 3:10 వరకు
గుళికాకాలం - ఉ. 6:08 నుండి ఉ. 7:38 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:32 నుండి తె. 5:20 వరకు
అమృత ఘడియలు - తె. 5:08 నుండి ఉ. 6:48 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:45 నుండి మ. 12:33 వరకు


సంపుటి: 2 సంచిక: 365 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శనివారం, సెప్టెంబర్ 20 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు

ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం

కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి

కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్





న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని మిగతా2లో...

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది

డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి

ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా...

నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా..

నదుల అనుసంధానానికి తాము సిద్ధంగా ఉన్నాం

నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన



అమరావతి, సెప్టెంబర్ 19: నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు మిగతా2లో...

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు



అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు19: అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం మిగతా2లో...

## ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి




## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు






## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

- సీబీఐకి అప్పగించాలని ఆలోచన

హైదరాబాద్, ఆగస్టు19: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు మిగతా2లో...



## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి, సెప్టెంబర్ 19: ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల మిగతా2లో...



## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, ఆగస్టు19:కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను మిగతా2లో...

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం



వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్, ఆగస్టు19: నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మిగతా2లో...



## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా

అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా

హైదరాబాద్, ఆగస్టు19: తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్దపు మిగతా2లో...

TO-DAY TELANGANA తెలంగాణ

# ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

## ● ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** ఏపీ మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా గురువారం దేశవ్యాప్తంగా 20 ప్రదేశాల్లో నిర్వహించిన సోదాల వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం వెల్లడించింది.ఏపీతోపాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తంజావూరు, సూరత్, రాయ్‌పూర్, ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో రూ.38 లక్షలతోపాటు బోగస్ ఇన్వాయిస్, రవాణా చలాన్లు, నిందితుల చాటింగ్ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. దుబాయ్‌లో తలదాచుకున్న ట్టు అనుమానిస్తున్న నిందితుల కీలక ఆధారాలు దొరికాయని తెలిపింది.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

## ● ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు,

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ఫ్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు- ఫైన్ వేసి, రూ.25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు- జరిమానా కట్టింది‘ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. ‘ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.మర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికిక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

# తుమ్మడిహట్టిపై హరీష్ అబద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయ కట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు- ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలం గాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి‘ అని మం త్రి

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే

TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ

# దసరా పండుగ సందర్భంగా ఊరికి వెళ్లేవారు తప్పనిసరి జాగ్రతలు పాటించాలి

## సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** దసరా పండుగ, సెలవుల దృష్ట గ్రామాలకు వెళ్లేవారు దూరప్రాంతాలకు వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కువ రోజులు వెళ్లేవారు సమాచారం స్థానిక పోలీసు స్టేషన్ నందు, చుట్టుపక్కల ఉన్న ఇరుగుపొరుగు వారికి తెలపాలి అన్నారు, సీసీ కెమెరాల సిస్టం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తెలివైన వస్తువులు ఆభరణాలు నగదు ఉంటే బ్యాంకు లాకర్లో గాని, వెంట గాని ఉంచుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి అపరిచితులను నమ్మి వస్తువులు ఇవ్వకూడదు. అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712686057, 8712686026 కు ఫోన్ చేసి సేవలు పొందాలి.పోలీసు సూచనలు పాటించాలి.. ఉదయం వేళ రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు పూల మొక్కలు, హార్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారి పై నిఘా పెట్టండి.రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి.శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటి కి వచ్చేలా ప్రణాళిక వేసుకొండిపక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు అపరిచితులు సమా చారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలనీ చెప్పండి.విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీ దైన వస్తువులు ఇంటి లో ఉంచ కపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిదికాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి.పోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోగలరు.మీరు బయటకు వెళ్తున్న సంగతి వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు.ప్రయాణం పూర్తయ్యక,ఇంటికి వచ్చిన తరువాత మాత్రమే ఫోటోలు, సమాచారం షేర్ చేసుకోండి విద్యుత్, గ్యాస్ లైన్, ఫ్రిజ్ లు వాటిని సరిగ్గా ఆఫ్ చేయండి.

ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి..

# దీర్ఘకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి శ్రీకారం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూభారతి చట్టం- 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి జిల్లాలోని నూతనకల్,మద్దిరాల మండలాల్లో పైలెట్ పద్ధతిన దీర్ఘకాల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా షెడ్యూల్ జారీ చేస్తామని ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అనేక మంది రైతులు సాదా దస్తావేజులు,కాగితాల ద్వారా భూములను కొనుగోలు చేశారని, అలాగే సీలింగ్ పట్టాదారుల నుండి భూములు కొనుగోలు చేసి అప్పటినుండి అలాంటి భూములను నిరంతరం సాగు చేస్తూ సంబంధిత రెవెన్యూ రికార్డులలో అనుభవదారులుగా నమోదు అవుతూ వస్తున్నారని, అలాంటి వారికి శాశ్వతంగా సమస్యను పరిష్కరించి సాగు హక్కులను, చట్టబద్ధత కల్పించేందుకు భూ రికార్డులను సమగ్రంగా డిజిటలైజేషన్ చేసేందుకు భూ భారతి చట్టం- 2025 ప్రకారం సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీచేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేసే సమయంలో రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రజలు భూమికి సంబంధించి ఏ సమస్యలు ఉన్నా సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సరైన దస్తావేజులతో సంప్రదించాలని తెలిపారు.

# నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది. అశోక్ సర్‌ను గాంధీ హాస్పిటల్‌కు కాకుండా ఐసీయూ లేని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి బలవంతంగా తరలించడంలోనే ఈ కుట్ర అర్థం అవుతుంది. నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరకు ఆయన జై తెలంగాణ అని నినదించారు.

# ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల చార్జీలు 50శాతం పెంపు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** పండుగల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని క్లారిటీ ఇచ్చింది. కానీ ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది.ప్రధాన పండుగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోంది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదివరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదిల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. పండుగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

# జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో కాంగ్రెస్‌కు సురుకు పెట్టాలి



**హైదరాబాద్ :** 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు.తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు.మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చుయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లీంలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లీం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# స్ఫూర్తిదాయక గురువుకి రాష్ట్రస్థాయి గౌరవం



**టుడే తెలంగాణ న్యూస్ చివ్వెంల మండలం :** సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలం – విద్యారంగంలో నిబద్ధత, సృజనాత్మకతకు నిదర్శనంగా నిలుస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గొట్టేముక్కల మంజుల గారికి విశేష గౌరవం లభించింది. చివ్వెంల మండలంలోని మోధీనీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న మంజుల గారు, తనదైన బోధన శైలి, వినూత్న పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో నేర్చుకునే తపనను రగిలించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో, మంజుల గారు "ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డును అందుకున్నారు. ఆమె అవార్డు సాధనపై మొధీని పురం గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు, విద్యావేత్తలు గర్వం వ్యక్తం చేస్తూ, "మంజుల గారి శ్రమ వల్ల మోధీనీపురం పాఠశాల కొత్త ఊపు సంతరించుకుంది. గ్రామీణ పిల్లల్లో ప్రతిభ వికసించడానికి ఆమె మార్గదర్శకత్వమే కారణం" అని ప్రశంసించారు.పిల్లలతో స్నేహపూర్వక సంబంధం, సృజనాత్మక బోధనా పద్ధతులు, సామాజిక అవగాహన కార్యక్రమాలుఇవన్నీ మంజుల గారిని సాధారణ ఉపాధ్యాయురాలిగా కాకుండా స్ఫూర్తిదాయక గురువుగా నిలబెట్టాయి. ఈ గుర్తింపు, గ్రామీణ పాఠశాలలకూ ప్రేరణగా మారి, "కల్పన, కృషి, కర్తవ్యమే విజయం" అనే సందేశాన్ని మరింత బలంగా చాటిచెప్పుతోంది.

# రిజర్వేషన్ల జోలికి వస్తే లంబాడిల సత్తా చాటి చూపిస్తాం

**లంబాడీలపై విషం చిమ్మితే ఊరుకునేదే లేదు**

**సూర్యాపేటలో పదివేల మంది లంబాడి లతో ర్యాలీ నిర్వహిస్తాం**



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొందరు ఆదివాసీ నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం సరికాదని లంబాడీల జేఏసీ చైర్మన్ వీరన్న నాయక్. వైస్ చైర్మన్ భూక్య రాజు నాయక్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభకు సూర్యాపేట బంజారా భవన్ నుండి గిరిజన ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గిరిజన నాయకులు బయలుదేరుతూ విలేకరులతో మాట్లాడారు.1976లో లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని అన్నారు. లంబాడీల ఎస్టి జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అంటే అది కేవలం ఎస్టీల వల్లనే అన్నారు. కొంతమంది రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఆదివాసి నాయకులు స్వలాభం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పెట్టాలని సూచించారు. బంజారా నాయకుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. బంజారాలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. అన్నదమ్ముల్లాగా ఉన్న లంబాడీల మధ్యలో కొంతమంది ఆదివాసి వర్గానికి చెందిన రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని అన్నారని అన్నారు. త్వరలో సూర్యాపేటలో 10,000 మందితో ర్యాలీ తీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ, నాయకులు ధారావత్ బాబు నాయక్, లచ్చిరం నాయక్, వస్త్రం నాయక్, మోతిలాల్ నాయక్, రెడ్య నాయక్, లింగా నాయక్, అశోక్ నాయక్, ప్రవీణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.ద

# బాలికలు ధైర్యంగా ఉండాలి..

## సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీసులు ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల ఎస్సీ బాలికల వసతి గృహం జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు భద్రత మహిళా రక్షణ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జిల్లా పోలీస్ శాఖ షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళల భద్రతకు మరింత రక్షణ కల్పిస్తుందని విద్యార్థినులు ఒకరి పట్ల ఒకరు సత్ప్రవర్తనతో కలిగి కలిసిమెలిసి ఉండాలని సూచించారు. చదువుల పట్ల శ్రద్ధ వహించి పోటీ తత్వంతో చదువుకోవాలని తల్లిదండ్రులకు విద్యాలయానికి మంచి పేరు తేవాలని ఆశించారు. సైబర్ మోసాలు యాంటీ ర్యాగింగ్ మాదకద్రవ్యాల గురించి వివరించి వీటిని నిర్మూలనలో విద్యార్థినులు ప్రధాన భూమిక పోషించాలని, టెక్నాలజీని అభివృద్ధి కొరకు వాడాలి అని తెలియజేశారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.ఈ కార్యక్రమం నందు ఎస్సైలు ఏడుకొండలు,పిసి రమేష్ హాస్టల్ వార్డెన్ వాణి,జ్యోష్ణ ఉన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

## సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట రూరల్ :** సోషల్ మీడియా నందు ఇతరుల గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు అని సూర్యాపేట రూరల్ %జ×% రాజశేఖర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి మనోభావాలు కించపరిచారు అని వచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు. ఇతరుల మనోభావాలు కించపరిచేలా ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ ఇలాంటి సోషల్ మీడియా నందు అనుచిత పోస్టులు పెడితే అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇతరుల స్వేచ్ఛను మనోభావాలను కించపరిస్తే అవి చట్టరిత్య నేరమని అన్నారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని ఎవరు కూడా ఇలాంటి వాటివల్ల ఇబ్బందులు పడవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు సామరస్యంగా ఉండాలని ఎలాంటి విభేదాలకు పోకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపినారు.

# అన్నప్రసాద ట్రస్టు కార్పస్ నిధులు బాగా పెరిగాయ్

తిరుమల: టీటీడీ అన్నప్రసాదం నాణ్యత, రుచులపై ప్రపంచవ్యాప్తంగా భక్తుల నుంచి వస్తున్న స్పందన కారణంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ట్రస్టు కార్పస్ నిధులు చాలా బాగా పెరిగాయని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాద భవనంలో గురువారం సాయంత్రం ఆయన తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా భక్తులతో మాట్లాడి దర్శన సమయాలు, టోకెన్ విధానం, క్యూలైన్ సౌకర్యాలు, అన్నప్రసాదం రుచి, తిరుమలలోని వివిధ పాయింట్ల వద్ద అన్నప్రసాదాల పంపిణీ తదతర అంశాలపై సమాచారం సేకరించారు.అలాగే వంటశాల, స్టోర్ రూమ్, జీడిపప్పు బ్లాక్స్‌లను పరిశీలించి అ?ధికారులకు కొన్ని సూచనలు చేశారు. అన్నప్రసాద కేంద్ర సిబ్బంది, శ్రీవారిసేవలకులతో కూడా మాట్లాడారు. అన్నదాన కార్యక్రమం 1985లో ప్రారంభమై, 1994లో అన్నప్రసాదం ట్రస్టుగా



ఏర్పడిందన్నారు. 2020 వరకు ఈ కార్యక్రమం నడవడానికి టీటీడీ గ్రాంట్ ఇస్తూ వచ్చిందని, ఆతర్వాత స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. ఏటా విరాళాలు పెరగుతున్నాయన్నారు. 2023-24లో కార్పస్ రూ.1,854 కోట్లు, 2024-25లో రూ.2127 కోట్లు, 2025 ఆగస్టు వరకు రూ.2,263 కోట్లకు చేరిందన్నారు.వడ్డీల రూపంలో 2024లో రూ.221 కోట్లు, 2025లో రూ.270 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుత వార్షిక వ్యయం రూ.150 కోట్లు ఉందన్నారు. రూ.కోటి విరాళదాతలు కూడా పెరిగారని, 2023-24లో 14 మంది ఉంటే, 2024-25లో 25 మంది, ఈ సంవత్సరం ఐదు నెలల్లో 14 మంది రూ.కోటికిపైగా విరాళాలు అందజేశారని వివరించారు. ప్రస్తుతం తాము వార్షిక బ్రహ్మోత్సవాలపై దృష్టిసారించామని, భక్తుల అభిప్రాయాలు, ఈ-మెయిళ్లు, డయల్ యువర్ ఈవో, వాట్సాప్, సర్వే, ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చే సూచనలు వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి కీలకంగా ఉపయోగపడు తున్నాయన్నారు. ఈతనిఖీల్లో అన్నప్రసాదం డిప్యూటీఈవో రాజేంద్ర, క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ఏపీ కోసం కృషి: డిప్యూటీ సీఎం

**అమరావతి, సెప్టెంబర్ 19:** ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు త్వరలో యాక్షన్ ప్లాన్ తీసుకొస్తామన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులను భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. వీటి నియంత్రణకు ముందుకు రావాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం అసెంబ్లీలో ప్లాస్టిక్ వినియోగంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జీవితాల్లో ప్లాస్టిక్ ఒక భాగం అయిపోయిందన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.తిరుమలలో ప్లాస్టిక్ నిషేధాన్ని క్రమశిక్షణతో అమలు అవుతుందని గుర్తు చేశారు. ప్లాస్టిక్ నియంత్రణ అనేది రాజకీయ నేతల నుంచే ప్రారంభం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఫ్లెక్సీల వాడకం విచ్చలవిడిగా పెరిగి పోయిం



దంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఏ చిన్న కార్యక్రమం అయినా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు.ఒక్క సారి వాడిన ప్లాస్టిక్ ను నియంత్రించడానికి ఇప్పటికే జిల్లా కలెక్టర్‌లకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. సచివాలయంలో ప్లాస్టిక్ ఫ్రీగా ప్రకటించామని.. దాంతో గాజు బాటిళ్లలో నీరు ఇస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ ఎకానమీలో భాగంగా పార్కులు, ప్లాస్టిక్ రీ సైకిలింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు.బయోడీగ్రేడబుల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సాహిస్తున్నామని చెప్పారు. దీనికి సంబంధించి క్రియాశీలక పాత్ర పోషించాలంటూ పౌరులకు ఆయన సూచించారు. రాజకీయ పార్టీలు ఫ్లెక్సీలు పెడుతున్నాయని.. ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు పర్యవరణాన్ని కలుషితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్లాస్టిక్.. భూమిలో కలవడానికి 300 ఏళ్లు పడుతుందని చెప్పారు. పశువుల కడుపులోకే కాదు.. పసికందుల రక్తంలో కూడా ఇది కలిసి పోతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ మైక్రో, న్యానో ప్లాస్టిక్ రూపంలో ఉండి పోతున్నాయని.. దీనిపై రెండు మూడు నెలల్లో డీటెయిల్డ్ ప్లాన్‌తో వస్తున్నామని వివరించారు. నిర్మల్ గ్రామ పురస్కారం తరహాలో ప్లాస్టిక్ రహిత గ్రామాలకు ఇన్సెంటీవ్ ఇస్తామని ప్రకటించారు. వచ్చే సెషన్‌లోపర్యావరణం,కాలుష్యంపైప్రత్యేకచర్చజరుగుతుందన్నారు

# పీఎం సూర్య ఘర్ మారిన నిబంధనలు ఇవే


**విశాఖపట్నం, సెప్టెంబర్ 19:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద రూఫ్ టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకోవడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నిబంధనలు సడలిస్తున్నాయి. తాజాగా డిస్కమ్ పరిధిలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకుని ప్రయోజనం పొందేలా అవకాశం కల్పించారు. దీనిద్వారా వీలైనంత ఎక్కువ మందికి పథకం అందించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. పథకం ప్రారంభంలో ఏడాదికి రూ.15 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి మాత్రమే రాయితీ లభిస్తుందని ప్రకటించారు. ఆ తరువాత ఈ పరిమితి ఎత్తేశారు. సొంత ఇల్లు ఉన్న వారు ఇంటి పైకప్పుపై దీనిని ఏర్పాటు చేయాలి. అయితే విశాఖ లాంటి నగరాల్లో ఎక్కువ సంఖ్యలో ప్లాటు, అపార్ట్‌మెంట్లపై వ్యక్తిగతంగా సోలార్ ప్లేట్లు ఏర్పాటుకు అసోసియేషన్లు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ ఆలోచన చేశారు. ఫ్లాట్లో నివసించే వినియోగదారులకు జిల్లాలో ఎక్కడైనా సొంత ఇల్లు, స్థలం ఉంటే.. అక్కడ ఏర్పాటు చేసుకుని, దాని ద్వారా లభించే సోలార్ విద్యుత్‌ను ఫ్లాట్‌లో వాడుకునే వీలు కల్పించారు. దీనివల్ల కూడా పెద్దగా ప్రయోజనం కనిపించలేదు. ఎక్కడెక్కడి నుంచో ఉద్యోగ, ఉపాధి రీత్యా వచ్చి నగరంలో స్థిర పడిన వారికి లబ్ధి కలగాలంటే పరిధి విస్తృతం చేయాలని భావించారు. ఇందులో భాగంగా ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) పరిధిలో అంటే శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు వరకు ఎక్కడైనా సరే



రూఫ్ టాప్ సోలార్ పెట్టుకుంటే, దానిని విశాఖలో నివాసం ఉండే ఫ్లాట్‌కు లింక్ చేసుకునే అవకాశం కల్పించారు. ఉదాహరణకు సీతమ్మ దారలోని అపార్ట్‌మెంట్‌లో ఉండే వినియోగదారునికి శ్రీకాకుళం జిల్లా కవిటిలో సొంత స్థలం లేదా పొలం ఉండి, అక్కడ రూఫ్ టాప్ సోలార్ పెట్టుకుంటే.. అక్కడ ఉత్పత్తి అయ్యే సోలార్ పవర్‌ని విశాఖలో ఫ్లాట్‌కు లింక్ చేసి ఉపయోగించుకునే అవకాశం కల్పించారు. రెండు చోట్ల యజమాని ఒక్కరే కావడంతో దీని అమలుకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారుఒక్కో వినియోగదారుడు మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకునే వీలుంది. ఒక కిలోవాట్ ద్వారా రోజుకు నాలుగు యూనిట్ల చొప్పున నెలకు 120 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. దీనికి అయ్యే వ్యయం రూ.60వేలు. అందులో ప్రభుత్వం రూ.30వేలు రాయితీ ఇస్తుంది. రెండు కిలోవాట్లకు నెలకు 240 యూనిట్లు ఉత్పత్తి అవుతుంది. రూ.60వేలు రాయితీ వస్తుంది. మూడు కిలోవాట్లు పెట్టుకుంటే రూ.78వేలు రాయితీ లభిస్తుంది. నెలకు 360 యూనిట్ల సోలార్ విద్యుత్ వస్తుంది. సగటు వినియోగ దారులకు ఈ పథకం సరిపోతుంది. ఇందుకు అయ్యే మొత్తం రుణంగా ఇచ్చేందుకు బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయి. కేవలం రూ. వెయ్యి డౌన్ పేమెంట్‌తో మూడు కిలోవాట్ల పథకం పెట్టుకోవచ్చు. నెల నెలా కట్టే విద్యుత్ బిల్లును ఐదేళ్లు ఈఎంఐల కింద బ్యాంకుకు చెల్లిస్తే రుణం తీరిపోతుంది. రూఫ్ టాప్ సోలార్ జీవిత కాలం 25 ఏళ్లు. ఐదేళ్లకు ఈఎంఐలు కడితే మిగిలిన 20 ఏళ్లకు వచ్చే విద్యుత్ ఉచితమే.విస్తృత ప్రచారం చేస్తున్నాం..రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో పదివేల మందికి పీఎం సూర్య ఘర్ పథకం అందించాలని లక్ష్యంగా నిర్దేశించింది. దీనిపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. డిస్కమ్ పరిధిలో 1,16,364 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు 23,362 మందికి ఏర్పాటు చేశాం. మరో 574 గ్రౌండింగ్ దశలో ఉన్నాయి. 4,084 ఇనస్టాలేషన్‌కు వెయిటింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో 11,897 మంది పేర్లు నమోదు చేసుకోగా 2910 మందికి అమర్చాం. వీటి సంఖ్య పెంచడానికి విస్తృత ప్రచారం చేస్తున్నాం.

# గత పాలనలో నిర్లక్ష్యమే ప్రాజెక్టులు ధ్వంసం: మంత్రి నిమ్మల

**అమరావతి, సెప్టెంబర్ 19:** జలవనరుల శాఖపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. జలవనులర శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ...పోలవరాన్ని గత ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని మంత్రి నిమ్మల విమర్శించారు. టీడీపీ 72 శాతం పూర్తి చేయగా వీరు అయిదేళ్లలో 2 శాతం పూర్తి చేశారన్నారు. 2027 డిసెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక 10 లక్షల కోట్ల రూపాయాలు అప్పులు వారసత్వంగా వచ్చాయన్నారు. ఒక్క సంవత్సరం వర్షాలు బాగాపడితే రెండు మూడేళ్లు కరవు బారిన పడకుండా ప్రజలను కాపాడుకోవచ్చు అని సీఎం అంటారని తెలిపారు. పోలవరాన్ని గత ప్రభుత్వం ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. టీడీపీ 72 శాతం పూర్తి చేయగా వీరు అయిదేళ్లలో 2 శాతం పూర్తి చేశారన్నారు. 2027 డిసెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి



చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.హంద్రీనీవ ద్వారా కృష్ణమ్మ జలాలను 700కు పైగా కిలో మీటర్లు తీసుకువెళ్లామన్నారు. 2026 జూలైకి వెలుగొండ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని మంత్రి వెల్లడిం చారు. రెండు సంవత్సరాల్లో ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు క్లియర్ చేయాలని నిర్ణయించామ న్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయ ర్లు మెయింటెనెన్స్ లేకపోతే ఇబ్బంది ఉంటుందన్నారు. గత ప్రభుత్వం గ్రీజు కూడా పెట్టలేదని... దీని వల్ల ప్రాజెక్టులు, గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. మెయింటెనెన్స్ నిమిత్తం 3 విడుతల్లో రూ.800 కోట్లు సిఎం ఇచ్చారని సభలో తెలిపారు. ఐడీసీ లిఫ్ట్ ఇరిగేషన్లలో 1040 ఉంటే వాటిలో 140 మాత్రామే ఇప్పుడు పనిచేస్తున్నాయన్నారు. దీనికి కారణం కూడా గత ప్రభుత్వ నిర్లక్ష్యమే... వాటిని సరిచేస్తున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చాలని ఇరిగేషన్ శాఖను ప్రక్షాళన చేసి ముందుకు తీసుకువెళుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# రాజోలుకు కామన్ ఫెసిలిటీ సెంటర్ మంత్రి ప్రకటన

**అమరావతి, సెప్టెంబర్ 19:** కొబ్బరి ఉత్పత్తుల తయారీని ప్రోత్స హించేందుకు రూ. 9.96 కోట్లతో రాజోలు నియోజకవర్గంలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. (శుక్రవారం) శాసనసభలో జనసేన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కొబ్బరి ద్వారా విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు మూడు పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఈ - సీడీపీ పథకం కింద రాజోలు నియోజకవర్గం పెదపట్నం లంకలో రూ. 9.96 కోట్ల వ్యయంతో రెండు ఎకరాలలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు రాజోలు నియోజకవర్గంలోని తూర్పు పాలెం, అమలాపురం నియోజకవర్గం మామిడికుదురు మండలం పెదపట్నం లంక ఉప్పలగుప్తంలో ఈ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని వెల్లడించారు. రాజోలు నియోజకవర్గంలో కొబ్బరి సాగు విస్తీర్ణం 25 వేల ఎకరాలలో ఉందని, వార్షిక ఉత్పత్తి 30 నుంచి 40 కోట్ల కొబ్బరికాయలు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు కొబ్బరికాయల తొక్కలు తీసి, ఎండు కొబ్బరికాయలను తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మార్కెట్లకు పంపుతున్నారని, అక్కడే ప్రాసెసింగ్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తున్నారని చెప్పారు. దీనికి కారణం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమగ్ర కొబ్బరి ప్రాసెసింగ్ పరిశ్రమలు లేకపోవడమేనని, దీనిపై అధ్యయనం చేసి జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగింద



న్నారు.జిల్లా యంత్రాంగం మూడు పారిశ్రామిక క్లస్టర్లు ప్రతిపాదించిందని వీటిలో కొబ్బరి సంపూర్ణంగా భాగాలను వినియోగిస్తూ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు మంత్రి. కొబ్బరి డొక్కు ద్వారా కాయిర్ ఉత్పత్తులు, కాయిర్ పిత్ బ్లాకులు, జియో టెక్ట్సైల్స్, కాయిర్ హస్తకళలు, కోకో లాన్, సోడియం లిగనో సల్ఫోనేట్, కొబ్బరి టెంకెతో హస్తకళలు, బొగ్గు, యాక్టివేటెడ్ కార్బన్, కొబ్బరి నీరుతో ప్యాకేజ్ వాటర్, నాటా-డే-కోకో, కొబ్బరి నీటి పొడి, ఎండు కొబ్బరి కాయతో వర్జిన్ ఆయిల్, లారిక్ యాసిడ్, ఎమ్.సి.టి. పొడి, చిప్స్, కొబ్బరి పాలు పాల పొడి, డిసికేటెడ్ పొడి వంటి ఉత్పత్తుల తయారీకి ప్రతిపాదించామని చెప్పారు.ప్రస్తుతం నియోజకవర్గంలో 4 కొబ్బరి పీచు తయారీ యూనిట్లు, 18 కొబ్బరి చాప తాయారీ యూనిట్లు, 30 తాళ్ల తయారీ యూనిట్లు, 120 కొబ్బరి తయారీ యూనిట్లు వంటి అనేక చిన్న, మధ్య తరహా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రాసెసింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల కాయలను స్థానికంగా పీచు తీసి తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాలకు తదుపరి ప్రాసెసింగ్ కోసం పంపుతున్నారన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసామని, కొబ్బరి పొడి, నూనె, పాలు వంటి కొబ్బరి ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంతో పాటుగా, నిల్వ సౌకర్యాలు, పరీక్షా కేంద్రంపై కావలిసిన సౌకార్యాలపై దృష్టిసారిస్తామని మంత్రి తెలిపారు.భూమి ఇచ్చేందుకు సిద్ధం: ఎమ్మెల్యే గోరంట్లమంత్రి ప్రసంగంపై జోక్యం చేసుకున్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి... కడియం మండలంలో కొబ్బరి పరిశ్రమ ఏర్పాటుకు, కొబ్బరి పరిశోధనా కేంద్రానికి 10 ఎకరాల భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలుపగా ఈ విషయాన్ని ఖచ్చితంగా పరిశీలించి, అధికారులతో చర్చించి ముందుకు వెళ్తామని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ చేసిన సూచనపై పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించి నివేదిక ఇవ్వాలని కలెక్టరును కోరతామని, తద్వారా ఈ పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు చేసి కొబ్బరి ద్వారా విలువ ఆధారిత ఉత్తత్తుల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమనం చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శాసనసభలో హామీ ఇచ్చారు.

# టీడీపీలో చేరనున్న వైసీపీ ఎమ్మెల్సీలు

**అమరావతి, సెప్టెంబర్ 19:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్.. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు.ఈ సందర్భంగా ఈ ముగ్గురికి సీఎం చంద్రబాబు నాయుడు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అయితే ఈ



ముగ్గురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీతోపాటు అనుభవిస్తున్న పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వీరి ఎమ్మెల్సీ రాజీనామాలపై శాసనమండలి చైర్మన్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీని ఒకొక్కరుగా వీడుతున్నారు. ఆ జాబితాలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన విజయసాయిరెడ్డి సైతం ఉన్నారు. ఆయన ఆ పదవికే కాదు.. రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. అలాగే వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన పలువురు ఎంపీలు సైతం పార్టీతోపాటు ఆ పదవికి సైతం గుడ్ బై చెప్పేశారు. ఆ జాబితాలో తాజాగా ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు చేరారు

# బ్రహ్మోత్సవాలకు ముందు అలజడికి భూమన అజెండా

**తిరుమల:** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముందు అలజడి సృష్టించడానికి భూమన కరుణాకరరెడ్డి రహస్య అజెండాతో ఉన్నారనే అనుమానం కలుగుతోందని టీటీడీ సభ్యుడు భానుప్రకాష్?రెడ్డి(అన్నారు. శ్రీవారి ఆలయం ముందు గురువారం మీడియాతో మాట్లాడుతూ, అలిపిరి విగ్రహం ప్రచారంపై 41 నోటీసు ఇస్తే, 23న వస్తానని చెప్పడం వెనుక ఏదో ఉందనే అనుమానం కలుగుతోందన్నారు.'శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో



పట్టువస్త్రాలు సమర్పించేందుకు 24న సీఎం చంద్రబాబు తిరుమలకు రాబోతున్నారు. ఆ ముందురోజు వస్తానని పోలీసులకు చెప్పడం వెనుక రహస్య అజెండా ఉండచ్చు' అన్నారు. కరుణాకరరెడ్డి వంటి వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భక్తుల నుంచి వరుస ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఆయనకు ఎలా బుద్ధి చెప్పాలో టీటీడీకి తెలుసన్నారు.


# వైసీపీ 'చలో మెడికల్ కాలేజ్' టెన్షన్ టెన్షన్

**కృష్ణా జిల్లా, సెప్టెంబర్ 19:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ 'చలో మెడికల్ కాలేజ్'కు వైసీపీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మచిలీపట్నంలో హైటెన్షన్ వాతావారణం నెలకొంది. నగర వ్యాప్తంగా భారీగా పోలీసు బలగాలు మోహరించారు. వైసీపీ చలో మెడికల్ కాలేజ్ నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. మెడికల్ కాలేజ్ సమీప ప్రాంతాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మెడికల్ కాలేజ్‌కు వెళ్లే రోడ్డు లోనూ పోలీసులు ఆంక్షలు విధించారు. అయితే పోలీసులు ఎన్ని అడ్డంకులు




సృష్టించినా మెడికల్ కాలేజ్‌కు వెళ్లి తీరుతామని వైసీపీ శ్రేణులు స్పష్టం చేస్తున్నారు. దిమ్మల సెంటరు సమీపంలో సమీకరణ అవుతున్నారు వైసీపీ శ్రేణులు. ఈ నిరసనలో పాల్గొనేందుకు మాజీ మంత్రి పేర్ని నాని, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ మచిలీపట్నంకు చేరుకున్నారు.అటు ఏలూరులోనూ వైసీపీ చలో మెడికల్ కాలేజ్ పిలుపుకు లీసులు అనుమతి నిరాకరించారు. వైసీపీ పిలుపుకు ధీటుగా టీడీపీ నేతలు చలో మెడికల్ కాలేజ్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ముందు జాగ్రత్తగా రెండు పార్టీలకు కూడా పోలీసులు అనుమతి నిరాకరించారు. ఏలూరు పాతబస్టాండ్ వద్ద ఉన్న మెడికల్ కాలేజ్ టెంపరరీ భవనాల వద్ద భారీగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు..

# సీఐడీ పోలీసుల అదుపులో మదనపల్లె పూర్వ ఆర్డీవో



**తిరుపతి, సెప్టెంబర్ 19:** మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో (శుక్రవారం) మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు.ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు.కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

TO-DAY TELANGANA

# అప్పుల ఊబి నుంచి బయటపడేదెలా..

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల



నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం

# దేశంలో నీటి యాజమాన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్19:** వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# పంట వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు



ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు బుధవారం (17.9.25) కీలక వ్యాఖ్యలు చేసింది. ఏటా శీతాకాలంలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరడానికి పంటవ్యర్థాల దహనమే ప్రధాన కారణమన్న వాదనలు వస్తున్న నేపథ్యంలో దీనికి పాల్పడుతున్న కొంత మందిని ఎందుకు జైలుకు పంపకూడదని పంజాబ్ ప్రభుత్వాన్ని నిలదీసింది. అలాగే ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల కాలుష్య నియంత్రణ బోర్డుల్లో ఖాళీలను మూడు నెలల్లోగా భర్తీ చేయాలని ఆదేశించింది. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో రైతులు తదుపరి సాగు కోసం పొలాలను చదును చేయడానికి వాడుకలో ఉన్న వ్యవసాయ వ్యర్థాలను తగులబెడుతుంటారు. పర్యావరణ పరిరక్షణ చట్టం కింద పంటలు కాల్చడం నిషేధంలోకి వస్తుంది. అయితే దీనికింద రైతులను అరెస్ట్ చేస్తే రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పంజాబ్ ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీన్ని కూడా సుప్రీం కోర్టు తప్పుపట్టింది.పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశం ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడానికి దూరంగా ఉంటారని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారు కాబట్టి వారు ప్రత్యేకమైన వారని, అలా అని పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా అని నిలదీసింది. ఏటా ఈ సీజన్‌లో పంట వ్యర్థాల దహనం తీవ్ర సమస్యగా వేధిస్తోంది. చలిని తట్టుకోవడానికి చలిమంటలు వేయడం, పంట పూర్తయిన తరువాత వ్యర్థాలను దగ్ధం చేయడం, వాహనాల నుంచి లేచే దుమ్ము ధూళి, ఇవన్నీ ఉత్తరాది నగరాలకు ముఖ్యంగా ఢిల్లీ నగరానికి తీరని సమస్యలుగా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత ఏడాది ఒక్క పంజాబ్ లోనే సెప్టెంబర్ అక్టోబర్ మధ్య కాలంలో 26 వేలకు పైగా పంట దహనాలు జరిగాయంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉంటుందో ఆలోచించవచ్చు. ప్రపంచం లోని అత్యంత కాలుష్య ఐదు నగరాల్లో నాలుగు దక్షిణాసియా నగరాలే.అవి లాహెూర్, ఢిల్లీ, ముంబై, ఢాకా. ఈ నగరాల్లోని పొలిమేర ల్లోని పొలాల్లో పంట వ్యర్థాలను విపరీతంగా దగ్ధం చేస్తుంటారు. ఈ వ్యర్థాల మంట నుంచి వచ్చే పొగ మసి గాలి సాంద్రతలో 40% వరకు పేరుకుపోతుంది. దీంతో గాలి వేగం తగ్గిపోవడమే కాక, వర్షానికి కూడా ఆటంకం ఏర్పడుతుంది. సుదీర్ఘకాలం ఈ కాలుష్యాలు గాలిలో నిండి ఉండ డంతో గాలి నాణ్యత క్షీణిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు, గుండెపోటు, పక్షవాతం వంటి వ్యాధులకు దోహదం చేస్తోందని చెబుతున్నారు. కేవలం వాయు కాలుష్యం వల్లనే 2019 లో దాదాపు 1.67 మిలియన్ మంది అకాల మరణానికి బలయ్యారని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. వాయు నాణ్యతలో పరమ అధ్వాన దేశాల జాబితాలో భారత్ 8వ ర్యాంకులో ఉందని స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ గత ఏడాది తన వార్షిక నివేదికలో వెల్లడించింది.వాహనాలు, పరిశ్రమలనుంచి వచ్చే కాలుష్యాలు కూడా 85 నుంచి 94 శాతం వరకు ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యంతో వాతావరణ మార్పు సంభవించి 2030 నాటికి కార్మికుల పని గంటలు కోల్పోయి, 4.5% వరకు దేశ జిడిపి తగ్గుతుందని రిజర్వుబ్యాంకు గతేడాది వెల్లడించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. ఉత్పత్తి సంస్థలు మూతపడి, నిర్మాణ, సేవా రంగాలు సరిగ్గా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజలు ఏదైనా కొనుగోలు చేయడానికి బయటకు రాలేరని ఆ నివేదిక వివరించింది.

# నెగెటివ్ ఎనర్జీని వదిలించుకోవాలి! (ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,సెప్టెంబర్19:** మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా పెరిగినట్టా... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తు న్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారో గ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

TO-DAY TELANGANA


# యోగీ వస్తారు అప్పుడు మరింత కఠిన నిర్ణయాలే

- ముస్లింలు మా పన్నుల లాభాలు పొందుతున్నారు
- ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్



**బెంగళూరు:** ప్రధానమంత్రిగా ప్రస్తుతం నరేంద్రమోదీ ఉన్నారని భవిష్యత్తులో యోగీ ఆదిత్యనాథ్ వస్తారని అప్పుడు మరింత కఠిన నిర్ణయాలు తప్పవని విజయపుర ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ వెల్లడించారు. దావణగెరె జిల్లా చన్నగిరి తాలూకా మరడి గ్రామంలో గురువారం ధర్మ జాగృతి సమావేశంలో యత్నాళ్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కంటే ధీటైన నిర్ణయాలు యోగీతోనే సాధ్యం కానున్నాయన్నారు. సీనియారిటీ ప్రకారం నేనే ముఖ్యమంత్రి కావాల్సి ఉండేదన్నారు.కానీ యడియూరప్ప కుట్రపన్నారన్నారు. రాష్ట్ర రాజకీయాలలో వేటుపడిన వారంతా ముఖ్యమంత్రులు అయ్యారని నేనెందుకు కారాదన్నారు. ఒకప్పుడు యడియూరప్ప దోచుకున్నారని ప్రస్తుతం కుమారుడు విజయేంద్రకు అవకాశం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో యడియూరప్ప, శ్యామనూరు శివశంకరప్ప, ఈశ్వర్‌ఖండ్రేల కుటుంబాలు తమ రాజకీయాల కోసం సమాజాన్ని వాడుకుంటున్నారన్నారు. యడియూరప్ప గొడవల వద్దంటారని కానీ ఎందుకు తన స్పష్టత బహిరంగం చేయరని ప్రశ్నించారు.రాష్ట్రంలో సీఎం సిద్దరామయ్య మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేవలం 2028 దాకా సీఎంగా కొనసాగాలని ఆయన ప్రయత్నాలు అన్నారు. దేశంలో హిందువుల జనాభా పెరగాల్సి ఉందన్నారు. నేను ముఖ్యమంత్రి అయితే ముగ్గురు పిల్లలు ఉండే కుటుంబాలకే ఉచిత సౌలభ్యాలు అమలు చేస్తానని వివాహం చేసుకుంటే ఐదులక్షలు ప్రోత్సాహకం ఇస్తానన్నారు. కేజేహళ్ళి, డీజేహళ్ళి కేసులో అప్పటి సీఎం బసవరాజ్ బొమ్మై, హోంమంత్రి అరగ జ్ఞానేంద్రలకు అధికారాన్ని దుర్వినియోగం చేశారని అందుకే వారిపై కేసులను ప్రస్తుత సీఎం సిద్దరామయ్య సునాయాసంగా తొలగించారన్నారు.

# టీటీడీ బెంగళూరు కమిటీ చైర్మన్‌గా కనకమేడల వీరా



**బెంగళూరు:** బెంగళూరు టీడీపీ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడిగా దశాబ్దకాలానికి పైగా వ్యవహరించిన కనకమేడల వీరాంజనేయులుఅలియాస్ వీరాను తిరుమల తిరుపతి దేవస్థానం బెంగళూరు కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కొత్త కమిటీలను నియమించే విషయంలో వాయిదాలు పడుతూ వచ్చింది. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆలయ కమిటీలతో పాటు టీటీడీ లోకల్ బాడీలకు కమిటీలను ఖరారు చేశారు.బెంగళూరులోని వయ్యాలికావల్‌లో వెలసిన టీటీడీ ఆలయం ప్రాచుర్యం పొందింది. ఏటా వివిధ ఉత్సవాలు, నిరంతరంగా సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బెంగళూరు టీటీడీ ఆలయానికి ప్రాధాన్యం ఉంది. తెలుగుదేశం పార్టీ పట్ల వీరవిధేయుడిగా వీరా దశాబ్దాల కాలంగా పనిచేశారు. బెంగళూరులో నివసించే ఐటీ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ కోసం సొంతూళ్లలో పనిచేసేందుకు బెంగళూరు తెలుగుదేశం ఫోరంను 12 ఏళ్ల కిందట ప్రారంభించారు.అప్పటి నుంచి వీరా వ్యవస్థాపక అ??ధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. కాగా ఫోరంలో ప్రత్యేకంగా ఎవరికీ పదవులు లేకున్నా అందరూ సమైక్యంగా పనిచేస్తారు. ఇలా వీరాకు మాత్రమే పదవి ఉండేది. బెంగళూరు టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీకి బాధ్యత అప్పగించారు. తోటి ఫోరం సభ్యులు ప్రత్యేకంగా వీరాను అభినందించారు.

# ఓబుళాపురం మైనింగ్‌పై సుప్రీం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం.గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు.ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# మైసూరు దసరా ఉత్సవాల ప్రారంభానికి భాను ముస్తాక్



**కర్ణాటక:** కర్ణాటకలోని మైసూరు నగరంలో ప్రతి ఏటా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఒక ముఖ్య వ్యక్తిని ఆహ్వానిస్తుంది. ఈసారికి ప్రముఖ రచయిత, బుకర్ ప్రైజ్ విజేత భాను ముస్తాక్ కు ఆహ్వానం పంపింది. ఈ నెల 22న మైసూరులో జరిగే దసరా ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని ఈ నెల 3న ఆయనకు ఆహ్వానం పంపింది. దీనిపై ప్రతిపక్ష బీజేపీ సహా పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు.భాను ముస్తాక్‌కు ఆహ్వానాన్ని సవాల్ చేస్తూ హెచ్‌ఎస్ గౌరవ్ అనే వ్యక్తి కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. భాను ముస్తాక్ హిందూ మతానికి వ్యతిరేకంగా, కన్నడ ప్రజలకు వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆమె చేతుల మీదుగా దసరా ఉత్సవాలను ప్రారంభించడం హిందూ సంప్రదాయనికి విరుద్ధమని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. కాబట్టి భాను ముస్తాక్‌కు ఆహ్వానాన్ని రద్దు చేసుకునేలా కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.అయితే ఆ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో గౌరవ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు సైతం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. భాను ముస్తాక్‌ను దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం ప్రజల చట్టపరమైన హక్కులకుగానీ, రాజ్యాంగపరమైన హక్కులకుగానీ భంగం కలిగించదుగా అని వ్యాఖ్యానించింది. భాను ముస్తాక్ బుకర్ ప్రైజ్ గెలిచినందుకు గౌరవంగా దసరా ఉత్సవాల ప్రారంభానికి ఆహ్వానించామని, అందులో తప్పేముందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రశ్నించారు.

# ఓటు దోపిడీకి చెక్ పెడదాం : ప్రియాంకా గాంధీ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**ప్రజాస్వామ్యాన్ని కాపాడేదే నిజమైన దేశభక్తి అన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు రక్షణ కోసం ఓ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. వోట్ చోరీపై సంతకాల సేకరణ పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల హక్కులు, ప్రతి ఓటు విలువను కాపాడాలని కాంగ్రెస్ పిలుపునిస్తోంది.వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా ఈ ఉద్యమానికి నాయికత్వం వహిస్తూ, దేశ ప్రజలు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు . మీ ఓటు మాత్రమే కాదు, మీ సంతకం కూడా ఎంతో శక్తివంతం అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న దాడులపై పోరాడేందుకు ఇది ఒక ముందడుగని సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేసి వెల్లడించారు.ఈ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటు విలువను రక్షించడం, భారత రాజ్యాంగం అమూల్యమైన విలువలను కాపాడటం. ప్రతి సంతకం ఓటే. ప్రతి ఓటు విలువైనదే. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, ప్రతి ఓటును రక్షించేందుకు మీరు కూడా మా ప్రచారంలో భాగం కావాలన్నారు.మన రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను కాపాడేదుకు మనం పోరాడుతున్నట్లు వీడియో ద్వారా చెప్పారు. మీరు అందరూ ఈ వోట్ చోరీ సంతకాల సేకరణ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని, ప్రతి ఓటు లెక్కలోకి వస్తుంద˘న్నారు. అలాగే ప్రతి సంతకమూ ముఖ్యమే. మీరు ప్రజాస్వామ్యం పట్ల మీ మద్దతు తెలియజేస్తే, అది ఎంతో బలమైన సంకేతం అవుతుందన్నారు. ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలుకాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేస్తూ ఓటర్లను తొలగించేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని నిన్న ఆరోపించారు. ఓట్ల చోరీపై కర్ణాటక చేస్తున్న విచారణకు ఎలక్షన్ కమిషన్ సహకరించడం లేదన్నారు. కళబురిగి జిల్లాలోని అలంద్ అసెంబ్లీ సెగ్మెంట్ లో ఓటర్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. ఇలా అనేక చోట్ల జరిగిందన్నారు.

# బాంబే హైకోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపు



**బాంబే :** బాంబే హైకోర్టు కు మళ్లీ బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. కోర్టును బాంబులతో పేల్చేస్తామని (శుక్రవారం) తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు.కోర్టు లోపలికి వచ్చే వాహనాలను, కోర్టు బయటికి వెళ్లే వాహనాలను క్షణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలు చేపట్టారు. ఎలాంటి బాంబు లేదని తనీఖీల్లో తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బెదిరింపు మెయిల్ పంపిన వ్యక్తిని ట్రేస్ చేసి పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కాగా ఈ మెయిల్‌తో కోర్టు కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలుగలేదు.కాగా బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో ఈ వారం రోజుల్లో ఇది రెండోసారి. గత శుక్రవారం అంటే సెప్టెంబర్ 12న కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దాంతో లాయర్లను, సిబ్బందిని హుటాహుటిన బయటికి పంపించారు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్ ఘటనా ప్రాంతానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎలాంటి బాంబుల ఆనవాళ్లు దొరకలేదు.

# ఆపరేషన్ సింధూర్‌తో మురిద్క్ స్థావరం ధ్వంసం




**ఇస్లామాబాద్ :** ఆపరేషన్ సింధూర్ దాడి వల్ల పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో ఉన్న జైషే ఉగ్రవాదుల ప్రధాన కార్యాయం ధ్వంసమైనట్లు కొన్ని రోజుల క్రితం జేషే మహమ్మద్ కమాండర్ ఇలియాస్ కశ్మీరీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు చెందిన వీడియో కూడా వైరల్ అయ్యింది. అయితే తాజాగా ఆ వ్యాఖ్యలను సమర్థిస్తూ లష్కరే తోయిబాఉగ్రసంస్థ కూడా ఓ వీడియోను పోస్టు చేసింది. భారత సైన్యం జరిపిన దాడిలో మురిద్క్‌లో ఉన్న లష్కరే తోయిబా ఉగ్ర స్థావరం ధ్వంసమైనట్లు ఆ ఉగ్ర సంస్థ కమాండర్ ఒకరు తెలిపారు.లష్కరే కమాండ్ ఖాసిమ్.. ఓ కూలిన ఇంటి వద్ద నిలుచుని మాట్లాడుతున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మురిద్క్‌లో శిథిలమైన మర్కాజ్ ఈ తాయిబా క్యాంపు వద్ద అతను తన బాధను పంచుకున్నాడు. ముజాహిదిన్ ఉగ్రవాదులు ఇక్కడే శిక్షణ పొందినట్లు అతను స్పష్టం చేశాడు. మర్కాజ్ తాయిబా ముందు నిలుచున్నానని, ఆపరేషన్ సింధూర్ దాడిలో ఇది ధ్వంసమైందని, మళ్లీ దీన్ని నిర్మిస్తామని, మరింత పెద్దగా కడుతామని, ముజాహిద్దీన్‌లో ఎక్కువ మంది ఇక్కడే శిక్షణ పొందారని, వాళ్లు విజయం సాధించారని లష్కరే కమాండర్ పేర్కొన్నారు.దైరా-ఈ-సూపా కార్యక్రమం కింద యువత తమ దళంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.హాఫీజ్‌తో సమావేశం అనంతరం తాను ఢిల్లీకి తిరిగిరాగానే అప్పటి జాతీయ భద్రతాసలహాదారు ఎంకే నారాయణన్ సమక్షంలో తాను నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ మీటింగ్ వివరాలను తెలిపానని మాలిక్ పేర్కొన్నారు. అనంతరం మన్మోహన్ సింగ్.. దేశంలో శాంతి కోసం ఉగ్రవాదులను కలిసినందుకు తనకు కృతజ్ఞతలు తెలిపారని వెల్లడించారు. 'కశ్మీర్‌లో అహింసా ఉద్యమానికి పిత'గా తనను అభివర్ణించారని తెలిపారు. కానీ ఆ తర్వాత టెర్రరిస్టులను విడిగా కలిశానని తనపై ప్రభుత్వం ఆంక్షలు విధించిందని పేర్కొన్నారు.నాడు తాను భారత ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన మేరకు దేశంలో శాంతి కోసమే హాఫీజ్‌ను కలిశానని మాలిక్ వెల్లడించారు. దేశంలో శాంతి కోసం కేవలం పాకిస్థాన్ రాజకీయ నాయకులతో మాత్రమే కాకుండా, హాఫీజ్ సయిూద్ లాంటి పేరు మోసిన ఉగ్రవాదులను కూడా కలువాలని అప్పటి ఐబీ చీఫ్ వీకే జోషి సూచించినట్లు తెలిపారు. పంజాబ్ ప్రావిన్సులోని నంగల్ సహదాన్‌లో 2000 సంవత్సరంలోమార్కాజ్ తాహిబాను నిర్మించారు. వరద సహాయం పేరుతో లష్కరే తోయిబా నిధులను సమీకరిస్తున్నది. హాఫీజ్ సయిద్ నేతృత్వంలో ఈ ఫండ్ కలెక్షన్ జరుగుతున్నట్లు కొన్ని సంస్థల ద్వారా తెలుస్తోంది.

# హాఫీజ్ సయీద్‌ను కలిసినందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ కృతజ్ఞతలు చెప్పారు



**పాకిస్థాన్:** పాకిస్థాన్ లో 2006లో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు, 26/11 ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్ ను కలిసి మాట్లాడినందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తనకు కృతజ్ఞతలు చెప్పారని జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ చీఫ్ యాసిన్ మాలిక్ తెలిపారు. ఉగ్రవాదులకు నిధులు సమకూర్చి న కేసులో అరెస్టయ్యి ప్రస్తుతం జైల్లో ఉన్న మాలిక్.. ఢిల్లీ హైకోర్టుకు సమర్పించిన అఫి డవిట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు.నాడు హాఫీజ్‌తో సమావేశం అనంతరం తాను ఢిల్లీకి తిరిగిరాగానే అప్పటి జాతీయ భద్రతాసలహా దారు ఎంకే నారాయణన్ సమక్షంలో తాను నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ మీటింగ్ వివరాలను తెలిపానని మాలిక్ పేర్కొన్నారు. అనంతరం మన్మోహన్ సింగ్.. దేశంలో శాంతి కోసం ఉగ్రవాదులను కలిసినందుకు తనకు కృతజ్ఞతలు తెలిపారని వెల్లడించారు. 'కశ్మీర్‌లో అహింసా ఉద్యమానికి పిత'గా తనను అభివర్ణించారని తెలిపారు. కానీ ఆ తర్వాత టెర్రరిస్టులను విడిగా కలిశానని తనపై ప్రభుత్వం ఆంక్షలు విధించిందని పేర్కొన్నారు.నాడు తాను భారత ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన మేరకు దేశంలో శాంతి కోసమే హాఫీజ్‌ను కలిశానని మాలిక్ వెల్లడించారు. దేశంలో శాంతి కోసం కేవలం పాకిస్థాన్ రాజకీయ నాయకులతో మాత్రమే కాకుండా, హాఫీజ్ సయీద్ లాంటి పేరు మోసిన ఉగ్రవాదులను కూడా కలువాలని అప్పటి ఐబీ చీఫ్ వీకే జోషి సూచించినట్లు తెలిపారు. కాగా, కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో మాలిక్ చేసిన కామెంట్స్ వివాదాస్పదమయ్యేలా కనిపిస్తున్నాయని అన్నారు.

# మలేషియాలో మోదీ-ట్రంప్ భేటీ నిజమా ఏం జరగబోతోంది



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 16న అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ టెలిఫోన్ సంభాషణ తర్వాత, త్వరలో మలేషియాలో జరగబోయే ఆసియాన్ సమ్మిట్‌లో ఈ ఇద్దరూ ప్రత్యక్షంగా భేటీ అయ్యే అవకాశం ఉందని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రపంచ రాజకీయాల్లో ఈ కలయికపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి.మలేషియా ప్రధాని డతుక్ సెరీ అన్వర్ ఇబ్రహీం ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ట్రంప్ తనకు ఫోన్ చేసి, 47వ ఆసియాన్ సమ్మిట్ కోసం మలేషియా వస్తున్నట్లు చెప్పారని కన్ఫర్మ్ చేశారు. ఈ సమ్మిట్ అక్టోబర్ 26-28 తేదీల్లో జరగబోతోంది. అంతేకాదు, చైనా ప్రీమియర్ లీ కియాంగ్ కూడా ఈ సమ్మిట్‌కి హాజరవుతున్నారట. ఇంత మంది పెద్ద నాయకులు కలిసే చోటికి మోదీ కూడా వెళతారని తెలుస్తోంది. ఎదుకంటే మోదీ గతంలో ఆసియాన్ సమ్మిట్‌లకు నిరంతరం హాజరవుతూ వచ్చారు. కాబట్టి, ఈసారి కూడా వెళతారని సమాచారం. కానీ ఇండియా లేదా అమెరికా నుంచి ఇంకా అధికారికంగా ఈ భేటీ గురించి ఎలాంటి ప్రకటన రాలేదు.ఒకవేళ మోదీ-ట్రంప్ భేటీ జరిగితే, ఇది నవంబర్‌లో ఇండియాలో జరగబోయే క్వాడ్ లీడర్స్ సమ్మిట్‌కి ఒక బలమైన పునాది వేయొచ్చు. ఈ క్వాడ్ సమ్మిట్ కోసం ట్రంప్ ఇండియాకు రావొచ్చని కూడా టాక్ నడుస్తోంది. గతంలో జూన్ 17న వీళ్లిద్దరూ ఫోన్‌లో మాట్లాడినప్పుడు, ట్రంప్ ఈ సమ్మిట్ కోసం ఇండియాకు రావడానికి ఆహ్వానాన్ని స్వీకరించారు. కానీ, ఇప్పటివరకు వైట్ హౌస్ నుంచి ట్రంప్ షెడ్యూల్ గురించి ఎలాంటి అప్‌డేట్ రాలేదు.అమెరికాకు కొత్తగా నియమితులైన రాయబారి సెర్జియో గోర్, ట్రంప్ క్వాడ్ సమ్మిట్ కోసం ఇండియాకు వచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కానీ తేదీల గురించి ఇంకా స్పష్టత లేదు. మలేషియాలో ఈ భేటీ జరిగితే, అది భారత్-అమెరికా సంబంధాలకు మరింత ఊపు తెచ్చే అవకాశం ఉంది. అది అంతర్జాతీయంగా కీలక పరిణామాలకు దారితీయవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.




# ఒమన్‌పై టీమిండియా కొత్త చరిత్ర సృష్టిస్తుందా..?

ఆసియా కప్ 2025లో భాగంగా ఇండియా, ఒమన్ మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత్‌కు చాలా స్పెషల్. టీమిండియా ఆడుతున్న 250వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఇది. ఈ ఘనత సాధించిన రెండో దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటివరకు పాకిస్తాన్ మాత్రమే అత్యధికంగా టీ20 మ్యాచ్‌లు ఆడింది. అబుదాబిలోని ఈ స్టేడియంలో టీమిండియా చాలా తక్కువ మ్యాచ్‌లు ఆడింది. కానీ ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, ఈ మ్యాచ్‌లో ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. టీ20 ఫార్మాట్‌లో ఇండియా, ఒమన్ తలపడటం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్ ఫలితం టోర్నమెంట్‌లో ఎలాంటి ప్రభావం చూపదు, ఎందుకంటే గ్రూప్-ఎ నుంచి భారత్, పాకిస్తాన్ ఇప్పటికే సూపర్-4కు అర్హత సాధించాయి. అయినప్పటికీ, రెండు జట్లు తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరచాలని చూస్తున్నాయి. ముఖ్యంగా ఒమన్ జట్టు, కనీసం ఒక్క విజయం సాధించి టోర్నమెంట్ నుంచి బయటకు వెళ్లాలని ఆశిస్తోంది. ఇరు జట్ల స్క్వాడ్స్ టీమ్ ఇండియా స్క్వాడ్: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేశ్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్. ఒమన్ స్క్వాడ్: జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, వినాయక్ శుక్లా, సూఫ్యాన్ యూసుఫ్, ఆశిష్ ఒడేదరా, ఆమిర్ కలీం, మహమ్మద్ నదీమ్, సూఫ్యాన్ మెహమూద్, ఆర్యన్ బిస్ట్, కరణ్ సోనవాలే, జిక్రియా ఇస్లాం, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, ముహమ్మద్ ఇమ్రాన్, నదీమ్ ఖాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.

# హ్యాట్రిక్ విక్టరీపై కన్నేసిన టీమిండియా

ఆసియాకప్ లీగ్ దశ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. గ్రూప్- ఏలో ఇప్పటికే సూపర్-4కి వెళ్లే జట్లపై అవగాహన రావడంతో ఈ మ్యాచ్ అప్రాధాన్యంగా మారిపోయింది. సూపర్-4లో మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఈ మ్యాచ్ ను భారత్ ఉపయోగించుకోనుంది. అలాగే జట్టులోని రిజర్వ్ ప్లేయర్ల సత్తా ను కూడా పరీక్షించనుంది. ఇక ఈ మ్యాచ్ అబుధాబిలో జరగనుండగా, కచ్చితంగా బౌలింగ్ లైనప్ నుంచి మార్పులు ఎదురయ్యే అవకాశముంది. పిచ్ పేసర్లకు అనుకూలిస్తుండటంతో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. ఈ ఫార్మాట్లో 99 వికెట్లు తీసిన అర్షదీప్.. మరో వికెట్ తీస్తే వంద టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. అతనితోపాటు హర్షిత్ రాణాను కూడా ఆడించే అవకాశముంది. ఈ క్రమంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ లలో ఒకరికి విశ్రాంతినివ్వవచ్చు. ఈ టోర్నీలో రెండు మ్యాచ్ లు ఆడినప్పటికీ, మిడిలార్డర్లోని ముగ్గురు బ్యాటర్లు మాత్రం ఒక్క




బంతిని కూడా ఎదుర్కోలేదు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, సంజూ శాంసన్ కు అస్సలు బ్యాట్ పట్టే అవకాశం రాలేదు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపించే అవకాశముంది. ఇక వరుసగా విఫలమవుతున్న శుభమాన్ గిల్ కు విశ్రాంతినిచ్చి, అతని స్థానంలో శాంసన్ ను ఓపెనర్ గా పంపించే అవకాశముంది. ఇదే జరిగితే అదనపు బ్యాటర్ గా రింకూ సింగ్ ని తీసుకునే అవకాశముంది. ఇక బ్యాటింగ్ లో అభిషేక్ శర్మ, తెలుగు స్టార్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా విధ్వంసమే టార్గెట్ గా బరిలోకి దిగి, ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తున్నారు. మరోసారి అలాంటి ఫీట్ నే ఒమన్ పై భారత అభిమానులు కోరుకుంటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక భారత్, ఒమన్ జట్లు తొలిసారి అంతర్జాతీయంగా ముఖాముఖిగా తలపడనున్నాయి. ఇప్పటికే సూపర్-4కి అర్హత సాధించడంతో ఈ మ్యాచ్ భారత్ కు అంత ముఖ్యమైనది కాదు. అయితే వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్స్ లో పాల్గొనడానికి ముందు ఒమన్ ఆడే.. ఫుల్ మెంబర్ జట్టు భారతే కావడం విశేషం. తొలి రెండు మ్యాచ్ ల్లో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడిన ఒమన్.. ఈ మ్యాచ్ లో కాస్త గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఆసియాకప్ లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, ట్రోఫీలో వచ్చే అనుభవం ఎంతో ఉపకరించనుంది. ఏదేమైనా ఈ మ్యాచ్ లో తమ ఉనికిని చాటుకుని, టోర్నీ నుంచి కాస్త సానకూలంగా వెళ్లాలని ఒమన్ జట్టు భావిస్తోంది.



# వరల్డ్ రికార్డ్ సాధించిన నబీ

ఆఫ్గానిస్థాన్ సీనియర్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ శ్రీలంకతో మ్యాచ్‌లో వరల్డ్ రికార్డ్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ ఓడిపోయినప్పటికీ, నబీ తన తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. బౌండరీలతో ప్రత్యర్థి శ్రీలంక బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. నబీ ఈ మ్యాచ్‌లో 22 బంతుల్లోనే 60 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో తన పేరును పలు రికార్డుల్లో నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ బ్యాటింగ్‌లో నబీ ఇన్నింగ్సే హైలైట్. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నబీ 272.73 స్ట్రైక్ రేట్‌తో విశ్వరూపం ప్రదర్శించాడు. అతడు తమ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ దునిత్ వెలలాగే బౌలింగ్‌లో వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి అందరి దృష్టిని ఆశ్చర్యానికి గురి చేశాడు. తొలి మూడు బంతులను స్టాండ్స్‌లోకి పంపాడు. నాలుగో బంతి నో బాక్ కాగా, తర్వాత రెండు బంతుల్లోనూ రెండు సిక్స్‌లతో అలరించాడు. ఆఖరి బంతికి రనౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో 20వ ఓవర్లో అఫ్గాన్‌కు ఏకంగా 32 పరుగులు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో నబీ ఆఖరి ఓవర్లో హాఫ్ సెంచరీ మార్క్‌కు చేరుకున్నాడు. అతడు 20 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌తో ఆసియా కప్ చరిత్రలోనే (%ట%20 ఫార్మాట్) అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన అతిపెద్ద వయస్కుడిగా అరుదైన ఘనత సాధించాడు. ప్రస్తుతం నబీ వయస్సు 40 సంవత్సరాల 260 రోజులు. కాగా, 40ఏళ్లు దాటినా నబీ ఇంకా ఇంటర్నేషన్ టీ20ల్లో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 40ఏళ్ల తర్వాత హాఫ్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గాను నబీ రికార్డు సాధించాడు. ఈ లిస్ట్‌లో టాప్ ప్లేస్‌లో విండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ ఉన్నాడు. అతడు 2021లో గ్రోస్ ఐలెట్ వేదికగా ఆస్ట్రేలియాపై 67 పరుగులు బాదాడు. ఆ రోజుకు గేల్ వయసు 41 సంవత్సరాల 294 రోజులు. అలాగే అఫ్గానిస్థాన్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 అంతర్జాతీయ అర్ధ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగానూ మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓవర్జాయ్‌తో సమంగా నిలిచాడు. ఈ ఇద్దరూ 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు.



# తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య

టీమ్‌ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్‌లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్‌తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. డివోర్స్ తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడా అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్‌కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్‌షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్- జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్‌లోనూ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్‌కతాతో మ్యాచ్‌లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభ మయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్‌తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతు న్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.





# యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

## విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు. యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన్ అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహిన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహిన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్



# మోహన్‌లాల్ యాక్షన్ విశ్వరూపం.. ఆకట్టుకుంటున్న 'వృషభ' టీజర్




పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న 'వృషభ' చిత్రంతో ప్రేక్షకులను పలకరించేందుకు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ సిద్ధమయ్యారు. ఈ సినిమా నుంచి తాజాగా విడుదలైన టీజర్, ఇందులో ఆయన పోషించనున్న పాత్రపై అంచనాలను పెంచుతోంది. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్ సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ టీజర్‌లో మోహన్‌లాల్ శక్తిమంతమైన యోధుడిగా కనిపించారు. భారీ విజువల్స్, ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని దీపావళి పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో పండుగ బరిలో 'వృషభ' ఓ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని పలు ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ వంటి సంస్థలు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్ సహా పలువురు నిర్మాతలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

# విషాదంలో కోలీవుడ్.. ప్రముఖ కమెడియన్ రోబో శంకర్ కన్నుమూత



తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ హాస్యనటుడు, విలక్షణ నటుడు రోబో శంకర్ (46) గురువారం రాత్రి చెన్నైలో కన్నుమూశారు. కొంతకాలంగా కాలేయం, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో కోలీవుడ్ దిగ్భ్రాంతికి గురైంది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటిస్తున్నారు. గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోబో శంకర్‌కు ఇటీవల పచ్చకామెర్లు సోకాయి. దీంతో ఆయన పరిస్థితి మరింత క్షీణించింది. గురువారం ఇంట్లో స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనకు భార్య ప్రియాంక, కుమార్తె ఇంద్రజ ఉన్నారు. ఇంద్రజ కూడా 'బిగిల్' చిత్రంతో నటిగా పరిచయమయ్యారు. స్టాండప్ కమెడియన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శంకర్, 'కలక్క పావతు యారు' అనే టెలివిజన్ షోతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రోబోలా డ్యాన్స్ చేస్తూ ప్రేక్షకులను అలరించడంతో ఆయనకు 'రోబో శంకర్' అనే పేరు స్థిరపడింది. 'మారి', 'విశ్వాసం' వంటి అనేక చిత్రాల్లో తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను మెప్పించారు. 'సొట్టా సొట్టా ననైయుతూ' ఆయన నటించిన చివరి చిత్రం. రోబో శంకర్ భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం చెన్నైలోని ఆయన నివాసంలో ఉంచారు. ఆయన అంత్యక్రియలు ఈ రోజు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# స్టార్ బాయ్.. ఈసారి డిఫరెంట్ ఛాయిస్..!



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ.. డీజే టిల్లు ముందు వరకు అతన్ని ఎవరు పట్టించుకోలేదు. కానీ ఎప్పుడైతే డీజే టిల్లు వచ్చిందో అతని రేంజ్ మారిపోయింది. ఆ సినిమాలో జస్ట్ డైలాగ్స్ తోనే ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేశాడు సిద్ధు. ఆ క్రేజ్ తో టిల్లు స్క్వేర్, జాక్ సినిమాలు చేశాడు. టిల్లు స్క్వేర్ అనుకున్నట్టుగానే 100 కోట్లు కొట్టగా జాక్ మాత్రం పెద్ద షాక్ ఇచ్చింది. జాక్ సినిమా విషయంలో అన్ని వేళ్లు హీరో సిద్ధు వైపే చూపించాయి. బొమ్మరిల్లు భాస్కర్ రాసుకున్న కథలో సిద్ధు ఇన్వాల్వ్ మెంట్ ఎక్కువ అవ్వడం వల్లే అవుట్ పుట్ అలా వచ్చిందన్న టాక్ వినిపించింద్. జాక్ ఇచ్చిన షాక్ తో సిద్ధు.. ఐతే జాక్ ఇచ్చిన షాక్ తో సిద్ధు జాగ్రత్త పడుతున్నాడు. ప్రస్తుతం నీరజ కోన డైరెక్షన్ లో తెలుసు కదా సినిమా చేస్తున్నాడు సిద్ధు. ఆ సినిమా నెక్స్ట్ మంత్ రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమా తర్వాత ఒక డిఫరెంట్ సినిమా చేయబోతున్నాడట. పరదా సినిమా డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో సిద్ధు సినిమా ఉంటుందని టాక్. సినిమా బండితో సెన్సేషన్ అనిపించిన ప్రవీణ్ రీసెంట్ గా సమంత నిర్మాణంలో శుభం సినిమా చేశాడు. అది ఓకే అనిపించుకుంది. ఐతే రీసెంట్ గా వచ్చిన పరదా మాత్రం నిరాశపరచింది. సినిమాను అసలు జనాలు పట్టించుకోలేదు. ప్రవీణ్ కూడా ఆ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు కానీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈసారి స్టార్ బాయ్ సిద్ధుతో ప్రవీణ్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇది అటు సిద్ధుకి, ఇటు ప్రవీణ్ ఇద్దరికి కూడా మంచి అటెంప్ట్ అయ్యేలా ఉంటుందట. ఈ సినిమా డిఫరెంట్ కాన్సెప్ట్ తో వస్తుందని అంటున్నారు. త్వరలోనే సినిమా అనౌన్స్ మెంట్ ఇంకా మిగతా డీటైల్స్ వెల్లడిస్తారని తెలుస్తుంది. అసలు సిసలైన టాస్క్.. ప్రవీణ్ కండ్రేగుల సిద్ధు జొన్నలగడ్డ డెఫినెట్ గా ఈ కాంబో మూవీ ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. ఐతే డిఫరెంట్ గా సినిమా తీయడం వరకు కాదు సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడమే ఇప్పుడు అసలు సిసలైన టాస్క్ గా మారింది. మరి ఈ విషయంలో ఈ కాంబో మేకర్స్ ఎలాంటి స్టెప్ తీసుకుంటారో చూడాలి. సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా తర్వాత బడాస్ అనే సినిమాతో పాటు కోహినూర్ అనే మూవీ కూడా చేస్తున్నాడు. వీటితో పాటు ప్రవీణ్ తో సినిమా కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది.

# దాని కోసమే ఇప్పటికీ చదువుతూనే ఉన్నా!




జీవితంలో ఎప్పుడు ఎవరేం చేసినా ఒక పర్పస్ ఉంటుంది. ఆ పర్పస్ తోనే ఎవరైనా ఏదైనా చేస్తూ ఉంటారు. పిల్లలు, టీనేజర్స్ గా ఉన్నప్పుడు చదువుకుంటే, పెద్దవాళ్లయ్యాక జాబ్ చేస్తూ కెరీర్ లో ముందుకెళ్తుంటారు. కానీ కొందరు మాత్రమే వయసుతో సంబంధం లేకుండా ఎంత పెద్దైనప్పటికీ ఏదొకటి చదువుతూ ఉంటారు. అలాంటి వారిలో నటి వాసుకి ఆనంద్ కూడా ఒకరు. తొలిప్రేమకు ఉత్తమ సహాయనటిగా నంది అవార్డు టీవీ ఇండస్ట్రీలో కెరీర్ ను మొదలుపెట్టిన వాసుకి ఆనంద్, తొలి ప్రేమలో పవన్ కళ్యాణ్ కు సోదరిగా నటించి సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ సినిమాలో తన నటనకు గానూ ఆమెకు ఉత్తమ సహాయ నటిగా నంది అవార్డు కూడా దక్కింది. 23 టీవీ సీరియల్స్ లో నటించిన దేవకి, ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని అన్నీ మంచి సకునములే సినిమాతో తిరిగి మూవీస్ లోకి వచ్చారు. ఆ తర్వాత పలు సినిమాలు, సిరీస్‌ల్లో నటించి తన నటనతో ఆడియన్స్ ను మెప్పించిన వాసుకి, గతేడాది వచ్చిన 90స్ వెబ్‌సిరీస్ తో అందరి మనసుల్ని గెలుచుకున్నారు. ఆ తర్వాత ఫ్యామిలీ స్టార్ సినిమాలో కనిపించిన వాసుకి తాజాగా బ్యూటీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా తెరకెక్కిన ఈ సినిమాలో నరేష్, వాసుకి కీలక పాత్రల్లో నటించారు. బ్యూటీ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటూ వాసుకి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకుంటున్నారు. అందులో భాగంగానే తాను ఇప్పటికీ స్టూడెంట్ అనే విషయన్ని వెల్లడించారు. ఎంటర్‌ప్రెన్యూర్ అవాలని ఫైనాన్స్%ఠ% బ్యాంకింగ్ లో ఎంబీఏ చేశానని చెప్పిన వాసుకి, సైకాలజీ పై ఇష్టంతో సెల్ఫ్ డెవలప్‌మెంట్ కోసం పీహెచ్‌డీ చేస్తున్నానని చెప్పారు. తాను కేవలం అకాడమీ పుస్తకాలే కాకుండా సైకలాజీకి సంబంధించి రైటర్స్ రాసిన బుక్స్ ను కూడా చదువుతానని ఆమె తెలిపారు.

# ఆరు క్రేజీ ప్రాజెక్టులతో సిద్ధమైన సుకుమార్ రైటింగ్స్



పుష్ప, పుష్ప–2 చిత్రాలతో జాతీయ స్థాయిలో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్న దర్శకుడు సుకుమార్. ప్రస్తుతం ఆయన రామ్‌చరణ్‌తో త్వరలో తెరకెక్కించబోయే సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో బిజీగా ఉన్నారు. కథా చర్చలు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్ మీదకు వెళ్లనుంది. 'రంగస్థలం' లాంటి విజయవంతమైన చిత్రం తరువాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రూపొందనున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. కాగా ప్రస్తుతం సుకుమార్ తన సొంత సంస్థ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో రూపొందబోయే ఆరు ప్రాజెక్టులను కూడా ఓకే చేశారని తెలిసింది. త్వరలోనే వాటిని కూడా ఒక్కొక్కటిగా సెట్స్ మీదకు తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నారట. ఒకవైపు దర్శకత్వంతో పాటు మరో వైపు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌ను స్థాపించి నిర్మాతగా కూడా సుకుమార్ సినిమాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సుకమార్ రైటింగ్స్ సంస్థ పది వసంతాలను పూర్తిచేసుకుంది. ఈ పదేళ్ల కాలంలో కుమారి 21ఎఫ్, విరూపాక్ష,ఉప్పెన, 18 పేజేస్, పుష్ప–2, గాంధీ తాత చెట్టు వంటి చిత్రాలను ఇతర పేరొందిన సంస్థలతో కలిసి నిర్మించింది. వీటితో పాటు ప్రస్తుతం రామ్‌చరణ్–బుచ్చిబాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది', నాగచైతన్య, 'విరూపాక్ష' దర్శకుడు కార్తిక్

# నటన వదిలేయాలన్న షరతుతో పెళ్లికి నో చెప్పా



'కహోనా నా ప్యార్ హై', 'గదర్' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్, తన వ్యక్తిగత జీవితం గురించి, ముఖ్యంగా తాను ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కేవలం తన కెరీర్ కోసమే ఎన్నో పెళ్లి ప్రతిపాదనలను తిరస్కరించినట్లు ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 50 ఏళ్ల అమీషా పటేల్ ఈ విషయాలపై మాట్లాడారు. తనను పెళ్లి చేసుకోవాలనుకున్న చాలా మంది, పెళ్లి తర్వాత నటన పూర్తిగా మానేసి, ఇంటికే పరిమితం కావాలని షరతు పెట్టారని ఆమె తెలిపారు. అయితే, తన కెరీర్‌ను అంత సులువుగా వదులుకోవడానికి

# 'శ్రీనన్న అందరివాడు'

## తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగా సుమన్ : త్వరలో 'శ్రీనన్న అందరివాడు' బయోపిక్!




తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా, ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జీవిత ప్రస్థానం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ తెరకెక్కుతుండటం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో పొంగులేటి పాత్రను ప్రముఖ సీనియర్ నటుడు సుమన్ పోషించనున్నారు. ఈ సినిమాకు 'శ్రీనన్న అందరివాడు' అనే పేరును ఖరారు చేశారు. మంత్రి పొంగులేటి వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలతో పాటు, ఆయన రాజకీయ ప్రయాణాన్ని కూడా ఈ చిత్రంలో సమగ్రంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఒక సాధారణ స్థాయి నుంచి కీలక రాజకీయ నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ చిత్రంలో ప్రధానంగా ఆవిష్కరించనున్నారు. ఈ చిత్రానికి బయ్య వెంకట నర్సింహా రాజ్ దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, అస్సామీ భాషల్లో తెరకెక్కనుంది. కాగా, నటుడు సుమన్‌కు ఇది 103వ చిత్రం.